— యెలిశెట్టి శంకరరావు

# తాజ్ మహల్ నవ్వింది!



"మే ఐ కమిన్!"

కుంచెతో రంగులు కలుపుతున్న వాణ్ణల్లా వీణ లయను వెక్కిరించే కంఠ మాధుర్యం విని వెనక్కి చూశాను.

విచ్చిన మల్లెలా నిండుగా జయ!

"ష్యూర్, ష్యూర్" నవ్వుతూ ఆహ్వానించాను.

ముగ్ధలా అడుగులో అడుగు వేసుకుంటూ లోపలికి వచ్చింది.

స్టాండుకు ఫిక్స్ చేసి ఉన్న డ్రాయింగ్ షీట్ వంక చూసింది. పల్లెకారుల జీవితానికి సంబంధించిన చిత్రం అసంపూర్తిగా ఉంది.

"అరే! కొత్త చిత్రం ప్రారంభించేశారా? చిత్రం మొదటినుంచి ఎలా వేస్తారో చూద్దామనుకున్నాను." బుంగ మూతి పెట్టింది.

"ఏం చెయ్యను? చిత్రం సగంలో ఉండగా నువ్వొచ్చావు." అన్నాన్నేను.

నిరుత్సాహంగా నవ్వింది జయ. మరేం మాట్లాడకుండా తిరిగి రంగులు కలపసాగాను.

కుర్చీలోంచి లేచి గోడలకి తగిలించి ఉన్న వర్ణ చిత్రాలన్నింటిని పరీక్షగా చూస్తోంది జయ. నా జీవితంలో చాలా భాగం ఆ బొమ్మలకోసమే వెచ్చించాను. అందాన్నంతా హృదయంలో బంధించి రంగుల ప్రకృతిని కుంచెతో కాగితంమీద ఒలికిస్తే, మరో మరపురాని అద్భుత ప్రపంచం. జలపాతాలు, నదులు, కొండలు, కోనలు, పంటచేలు, నిష్కల్మషంగా కనిపించే అమాయకపు గిరిజన ప్రజలు, పల్లె పడతులు...

జయ వాటిని చూస్తుండగా నా వేళ్ళు చిత్రం మీద చురుగ్గా కదిలాయి. పది నిముషాల్లో చిత్రం పూర్తి చేసి, బేసిన్‌లో చేతులు కడుక్కుని నాప్కిన్‌తో చేతులు తుడుచుకున్నాను. ఫ్లాస్కులో కాఫీ కప్పులో పోసి అందించాను.

"థాంక్స్!" అని, "మీరు తీసుకోరా?" అడిగింది. చిన్నగా నవ్వాను.

"ఊహు! కాఫీ నాకు హుషా రివ్వదు. జస్ట్ ఒన్ మినిట్ కూర్చో! ఇప్పుడే వచ్చేస్తాను." జయతో చెప్పి నా గదిలోకి నడిచాను.

నా గది నా ప్రపంచం. అందులోకి ఎవరూ

ఆంధ్రుల
(ఆరాధ్య రచయిత్రి)
శ్రీమతి యద్దనపూడి
సులోచనారాణి
నూతన సంవత్సర కానుక –
మనం ప్రేమించిన వారికి సుఖం, శాంతి
ఇవ్వ గలగాలి. అపవాదు, అశాంతి, ఆవేదనా
ఇవ్వకూడదు. 'ప్రేమ' అనే 'అనుభవానికి'
అర్థం పట్టిన నవల....
సీతాపతి
వెల: 12.50

మీ దగ్గరలో వున్న బుక్
షాపుల్లో అడగండి!
లేదా – పుస్తకం
ధరలో 1 రూపాయి
తగ్గించి M.O.
–చేయండి
ఆ రూపాయికి
వి.పి.లో
పంపగలం!

నవసాహితి
బుక్ హౌస్
ఏలూరు రోడ్,
విజయవాడ-520002




రారు. కాదు! నేనే ఎవర్నీ రానివ్వను.

నా భార్య రాధని కూడా!

అయిదు నిముషాల తర్వాత తిరిగొచ్చాను. హుషారుగా, సంతోషంగా ఉంది. ప్రపంచాన్ని ఓడించినంత ఆనందం.

''తరుచూ ఆ గదిలోకి వెళ్తుంటారు! ఏముందందులో?'' కుతూహలంగా జయ ప్రశ్న.

ఏం చెప్పగలను? ఎలా చెప్పగలను?

''బొమ్మలు! నన్నాడించే బొమ్మలు!''

ఇంకేం మాట్లాడలేదు జయ.

''మీ చిత్రాలన్నీ బావున్నాయి! ఆర్ట్ ఎగ్జిబిషన్ కండక్ట్ చెయ్యకూడదూ! మంచి పేరొస్తుంది. మీ చిత్రాలకు మంచి గిరాకీ కూడా వస్తుంది.'' కొంచెం సేపయిం తర్వాత అంది జయ.

''ఆ ముచ్చట కూడా తీరింది! ఒకసారి ఈ ఊళ్ళోనే నా చిత్రాల ప్రదర్శన ఏర్పాటు చేశాను. వాటిలో కొన్ని చిత్రాలు అమ్మి, ఆ డబ్బు వరద బాధితుల సహాయ నిధికి ఇవ్వాలని నా ఆలోచన. పది వేల మంది వచ్చి చూశారు. పట్టుమని పది చిత్రాలు కూడా అమ్ముడుపోలేదు. ఈ దేశంలో కళ సంతరించుకున్న దౌర్భాగ్యం ఇది.'' నా కంఠంలో నిరాశపు జీర.

నిట్టూర్చింది జయ.

''మీ చిత్రాల్లో ప్రేమికులు చోటు చేసుకోరేం?'' సూటిగా నా కళ్ళల్లోకి చూస్తూ అడిగింది జయ.

నా గుండె ఎందుకో కలుక్కుమంది. జయ కళ్ళల్లోకి చూశాను. నిర్మలంగా జ్యోతుల్లా ఉన్న కళ్ళు సమాధానం కోసం రెపరెపలాడుతూ చూస్తున్నాయి.

క్లిష్టమైన ప్రశ్న. సమాధానం కోసం నా గత జీవితాన్ని త్రవ్వుకొని ప్రయత్నించాలి!

''నా హృదయం స్పందించటం లేదు, జయా! నా ఆలోచనలో, నా జీవిత విధానంలో ఎక్కడో! ఏదో లోపముంది. నా ఆశయాల్ని, అభిరుచుల్ని, ఆదర్శాల్ని అర్థం చేసుకుని నన్ను నన్నుగా ప్రేమించే స్త్రీ కాదు రాధ! నేను ఓ దంత ప్రతిమతో కాపురం చేస్తున్నానంతే! ఇలాగే జీవితం కొనసాగిస్తే కొన్నాళ్ళకి నాలోని కళాకారుడు చచ్చిపోతాడు.'' ఆత్మలో విషాదం సమాధానంగా కురిసింది.

జాలిగా నా వైపు చూసింది జయ.

నా మీద నాకే జాలివేసింది. జయ హృదయంలో హత్తుకుపోయి సేద తీరాలన్న కోరికని చాలా కష్టంతో నిగ్రహించుకున్నాను.

చాలా సేపు మౌనం.

జయ కళ్ళల్లోని కరుణ కాంతుల్లో తడుస్తూ నేను. బహుశా నా కళ్ళ క్రింద నల్లటి వలయాల్ని చూస్తుందేమో జయ!

నా పొడవైన చేతి వేళ్ళని అందుకుంటూ తమల పాకులాంటి తన అరచేత్తో స్పృశించింది జయ. ఆ స్పర్శలో కరుణ, జాలి, దయ. పలచని తెరల్ని ఛేదించుకుంటూ పైకి రావాలని ఆత్రుతగా ఎగిసిపడే కెరటం! ప్రేమ కెరటం!

విచిత్రం ఏముంది? మా పరిచయానికి వయసు నాలుగు నెలలు!



# ముఖ్యమంత్రితో ముఖాముఖి

**ముఖ్యమంత్రి శ్రీ అంజయ్యగారికి మీరు ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక పరంగా ప్రశ్నలు పంపడానికి ఆఖరు తేదీ 28-2-1981.**

**కవరుపై ''ముఖ్యమంత్రితో ముఖాముఖి'' అని రాసి, మీ ప్రశ్నలను ''ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక, ఎక్స్‌ప్రెస్ సెంటర్, దోమల్‌గుడా, హైదరాబాదు - 500 029'' చిరునామాకు పంపండి**

ఆ స్పర్శ సుఖాన్ని అనుభవిస్తున్న నాలో ప్రకంపన. ఇంత ఆదరణ నా ఇరవై ఎనిమిదేళ్ళ జీవితంలో మొదటిసారి చూస్తున్నాను.

నెమ్మదిగా నన్ను చుట్టుకున్న గళం నీలి నీడలు.

• • •

నేను సోక్రటీస్ అంతటివాడిని కాదు కాని, నా భార్య మాత్రం ఖచ్చితంగా సోక్రటీస్ భార్య లాంటిదే!

కొన్ని జీవితాల్ని కనిపించని విషాదపు తెరలు కప్పేసి వుంచుతాయి. ఏదో పోగొట్టుకున్నామనే బాధ, ఒక రకమయిన మానసిక జాడ్యం. ఏం పోగొట్టుకున్నారో నిశ్చయంగా తెలీదు. అస్తిత్వం మీద అనుమానం. ఎవరో తమ బ్రతుకును నాశనం చేసినట్టు భ్రమ! అందుకు ప్రతిగా తాము ఎవరిమీదో కసి తీర్చుకోవాలి. ఎవరిమీదో తెలీదు. విషవాయువులు వీచే చెట్టు రాధ. ఆ గాలి పీలుస్తూ నేను.

చాలా మంది మనుషులు ఇలాంటి బురదలో బ్రతికే క్షుద్ర జీవులే!

నా చిన్నతనంలోనే తల్లినీ, తండ్రినీ పోగొట్టుకున్న దురదృష్టవంతుణ్ణి. అక్క మహాలక్ష్మి నా మంచి చెడ్డల్ని చూసింది. పదిహేనేళ్ళ వయసు వరకు నన్ను చదివించింది. అయితే, నాకు చదువు వంటబట్టలేదు. చిత్రకళపట్ల ఆకర్షితుడ నయ్యాను. పదహారో ఏట ఒక ఆర్ట్ స్కూల్లో చేరి దీక్షగా చిత్రకళని అభ్యసించాను. ఎన్నో సజీవ చిత్రాలు నా కుంచె నుంచి ఊపిరి పోసుకున్నాయి.

ఇరవై ఏళ్ళు నిండుతుండగానే ఆర్ట్ స్కూల్ నుంచి డిప్లొమో తీసుకున్నాను.

నిండు జీవితాన్ని, ఇరుకు ప్రపంచాన్ని ఎదుర్కోడానికి రంగుల్లో చిత్రించుకున్న భవిష్యత్తులో అడుగు పెట్టగానే ఎదురైన ఆశ నిపాతం.

''నా కూతుర్ని చేసుకోవట్రా? అమ్మ పోయినప్పట్నుంచి నిన్ను కంటికి రెప్పలా పెంచాను.''

నా మౌనాన్ని చూసి అక్క రెచ్చిపోయింది.

''నీ మీద ఎంత ఖర్చు పెట్టాను? అల్లారు ముద్దుగా చూసుకుని, నా కూతురికి కాబోయే మొగుడని అందరితోనూచెప్పుకుని మురిసిపోయాను.''

అక్క నన్ను సొంత కొడుకులానే చూసుకుంది. కాని, నేను రాధని మొన్న మొన్నటి వరకు ఎత్తుకుని తిరిగాను. ఆరేడేళ్ళ వయసు వరకు స్నానం కూడా నేనే చేయించేవాణ్ణి. ఇప్పుడు ఓణీలు వేసుకుని తిరుగుతున్నా, నా కళ్ళకి రాధ చిన్న పిల్లలాగే కనిపిస్తుంది. తనని పెళ్ళి చేసుకుంటే నా జీవితంలో ఏదైనా సుఖం మిగుల్తుందా?

నాలో బయటకు రాలేని భావాల సంఘర్షణ. నా మౌనాన్ని చూసి అక్క ఏడుపు. నేను చేసిన అన్యాయాన్ని చుట్టుపక్కల వాళ్ళతో ఏకరువు పెట్టింది. నాలో ఘర్షణ. నెమ్మదిగా గళం విప్పి చెప్పాను నేను. బుగ్గలు నొక్కుకుని విచిత్రంగా చూసింది అక్క.

''ఇదేం చోద్యంరా! నేను అమ్మ తమ్ముణ్ణి చేసుకోలేదు. మాకేమయ్యింది? మేం సుఖంగా లేమూ? నా కూతుర్ని చేసుకోవడం ఇష్టం లేకపోతే సూటిగా చెప్పెయ్యి! నా ఉసురు నీకు తగలకుండా పోదులే.'' శోకాలు!

నా మనసు చివుక్కుమంది.

ఆ శ్రావణంలో నాకూ, రాధకి పెళ్ళయిపోయింది.

• • •

రాధని తీసుకుని హైదరాబాదు వచ్చేశాను. ఇది వరకటి ఉత్సాహం, చైతన్యం నాలో ఇప్పుడు శూన్యం. నిస్తేజం, నిర్లిప్తత ఆవరించుకున్నాయి.

పక్కింటి మధు, సుమలత దంపతుల పరిచయం స్నేహానికో కొత్త నిర్వచనం. చేదు బ్రతుకులో చిన్న తీపి. అంతే!

స్ట్రగుల్ ఫర్ ఎగ్జిస్టెన్స్! జీవన పోరాటం ప్రారంభమయ్యింది. చాలా పత్రికలు ఆర్టిస్టుగా ఆహ్వానించాయి. అందరూ నిర్ణీత వ్యవధి లోపల బొమ్మలు వేసి ఇమ్మనేవారే! ఎలా! నావల్ల కాదు. కళాకారుడి స్వేచ్ఛను చంపకూడదు, ఆంక్షలు పెట్టకూడదు. అలా అయితే అతని కళలో జీవం నశించిపోతుంది. చైతన్యం చచ్చిపోతుంది. కళను నా చేతులతో నాశనం చెయ్యలేను. నా ఆంక్ష విని చాలా పత్రికలు భయపడ్డాయి. ఒక్క పత్రిక మాత్రం నాలోని కళాకారుణ్ణి గుర్తించి గౌరవించింది. నా షరతుకి ఒప్పుకుంది. ఈ మహా పట్నంలో వాళ్ళిచ్చే దేమూలకి!

రాధకి ఈ మధ్య పరధ్యాన్నం ఎక్కువైంది. సంపాదన లేని నేనంటే చిన్న చూపు మొదలైంది. పెళ్ళి కాక ముందు నేనంటే భయపడేది. అవును మరి! అప్పుడు నాకంటే పదేళ్ళు చిన్నది. ఇప్పుడో! తనకి పది లక్షల ఆస్తి ఉన్న అమ్మ ఉంది. అది చాలు నామీద అహంభావాన్ని ప్రదర్శించుకోవడానికి. ఆ అహంభావాన్ని నేను కావాలనే ఎదిరించలేదు. రాధ మీద నాకు జాలి అనురాగం, ఆప్యాయత, ప్రేమ అలాంటివేవో కోల్పోయింది. అవి నేను ఇవ్వలేదు. అందుకే రాధంటే నాకు సానుభూతి.

• • •

హ్యూమన్ జెనిటిక్స్ ఇవల్యూషనరీ థియరీ ప్రకారం రెండు ప్రాణాలు సంగమిస్తే... మరో ప్రాణి.

పురిటికి రాధ పుట్టింటికి వెళ్ళింది. పురుట్లో ప్రాణంలేని పసికందు అంగ వైకల్యంతో సహా! ఎందుకు? కారణం! రాధ దురదృష్టమా? మా మేనరికమా?

ఆలోచించే తీరిక లేదు—నా కీ మధ్య సుఖం దొరికింది. జీవితకాలం ఆ ఆలంబన చాలు నాకు.

నన్ను నేనే మోసం చేసుకుంటున్నానా? ఇంకెవరైనా నావల్ల మోసపోతున్నారా? ఏమో!

రెండోసారి రాధ గర్భం దాల్చింది. మూడో నెల్లోనే పుట్టింటికి వెళ్ళిపోయింది.

అప్పుడే నా జీవితం మరో మలుపు తిరిగింది.

మధు చెల్లెలు జయ బి. ఎస్సీ. ఫైనల్ పరీక్షలు వ్రాసి అన్నయ్య దగ్గరకు వచ్చింది.

జయని పరిచయం చేస్తున్నప్పుడు నా హృదయంలో ఏదో ప్రకంపనం. ప్రబంధ కన్యని నేనెప్పుడూ చూడలేదు. ఇలాగే ఉంటుందేమో! అంతకంటే, వర్ణించటం నాకు చేతకాదు. ఎందుకంటే

చిరకాలము నిలిచియుండు
పరిమళమునకు మరియు
రోజంతా తాజాగా ఉండుటకు
"రంభ" మరికొళందు అత్తరు
మరియు లగ్జరీ టాల్క్




50 గ్రాముల మరికొళందు లగ్జరీ టాల్క్స్
ఏదర ధర రు 2-60 కి మించదు. స్థానిక పన్నులు అదనం




4 Ml షీషా. ధర ధర
రు. 7-50 కి మించదు

మరికొళందు చిన్నసైజు రు. 1-30
మరికొళందు పెద్దసైజు రు 5-25
స్థానిక పన్నులు అదనము
ఇంకను 32 ఇతర రకముల అత్తరులు
కూడ తయారు చేయుచున్నాము.
ఉత్పత్తిదార్లు :
మెస్సర్స్. రంభ కాస్మెటిక్స్
అడయార్, మద్రాసు.600 020.

ఆంధ్రప్రదేశ్ మరియు ఒరిస్సాకు ఏజంట్లు :
మెస్సర్స్. నరేంద్ర ఏజన్సీస్
వార్గా సూరం, విజయవాడ— 520 002

నేను రచయితను కాదు. నా హృదయంలో ఆమె పంచరంగుల వర్ణ చిత్రానికి స్కెచ్ గీయబడింది. నన్ను చిత్రకారుడుగా పరిచయం చేసినపుడు జయ కళ్ళల్లో మెరుపు.

మధు ఆఫీసుకి వెళ్ళిపోతే, సుమలత వంట పనిలో మునిగిపోయేది.

నేను బొమ్మలు గీస్తున్న హాల్లోకి వచ్చి కూర్చుని, వర్ణ చిత్రాల్ని కుతూహలంగా గమనించేది జయ.

ఎన్నో కబుర్లు — నవ్వుతూ నన్ను నవ్విస్తూ నా హృదయంలో అస్పష్టంగా రూపు దిద్దుకుంటున్న ప్రేమ.

• • •

"నే వెళ్తాను." నన్ను తట్టి చెప్పింది జయ.

"అప్పుడేనా?" గతంలోంచి తేరుకుని నిరాశగా అన్నాను.

"అప్పుడేనా ఏమిటి? గంటయింది వచ్చి—ఏమీ మాట్లాడరు! రాత్రి పడవుతోంది. ఇంటికి వెళ్ళక పోతే వదిన తిడుతుంది." చెప్పి నవ్వుతూ వెళ్ళి పోయింది జయ.

• • • •

మా పరిచయానికి ఆర్నెల్లు వయసొచ్చాక— ఆదివారం. జయకు ఊరు చూపించటానికి తీసుకు వెళ్తా నన్నా పిల్చాడు మధు. మరుసటి రోజు ఆఫీసుకు వెళ్తూ పబ్లిక్ గార్డెన్స్ సాలార్‌జంగ్ మ్యూజియం చూపించే పని నా మీద వేశాడు.

జయ మ్యూజియంలో ప్రతిమల్ని, చిత్రాల్ని, వింతల్ని చూసిందో! లేదో! నేను మాత్రం ప్రతీ క్షణం జయనే చూశాను.

పబ్లిక్ గార్డెన్స్ పచ్చికలో కూర్చుని మాట్లాడు కుంటున్నపుడు జయ అనుక్షణం నా కళ్ళల్లోకే చూసింది.

బిర్లా మందిర్ మెట్లు ఎక్కుతుండగా ఇద్దరం చెయ్యీ చెయ్యీ కలుపుకునే ఎక్కాం.

• • •

ఇంటికి తిరిగివచ్చేసరికి నాకోసం రెండువార్తలు— రాధ ప్రసవించింది, చనిపోయిన పాపని!

ఈ వార్త ఎందుకో నాలో సంచలనం కలిగించ లేదు. జయతో కూడా చెప్పలేదు.

ఇంకోటి ఢిల్లీలో ఆర్ట్ ఎగ్జిబిషన్‌కి ఏదైనా చిత్రం తీసుకురమ్మని ఆహ్వానం! జయ ఈ విషయం విని చిన్న పిల్లలా సంబరపడింది.

"ఏదైనా మంచి ప్రేమ చిత్రం వెయ్యండి!" మెరిసే కళ్ళతో చెప్పింది జయ.

నాలో స్పందన మొదలైంది. చాలా రోజులుగా ఒక మాస్టర్ పీస్ చిత్రించాలని నా కోర్కె. అది నా చిత్రకారుడి జీవితానికే మాస్టర్ పీస్ కావాలి.

"ప్రేమికుల చిత్రం వేస్తాను! ఇనిస్పిరేషన్ కావాలి! ఎలా మరి?" కొంటెగా అడిగాను.

జయ బుగ్గలమీద సిగ్గు—కెంపు రంగులో!

ఆ క్షణం!

జయ మునివేళ్ళమీద నిలబడి, నా తలని వంచి నన్ను తనకు హత్తుకుని—నేనే తనని హత్తు కున్నానా? పెదవులు పెదవులు కలిసి ఆ రసాస్వాద నంలో జగత్తు క్షణికమై—ఆ క్షణం శాశ్వతమైతే?

చాలా సేపయిం తర్వాత నిడివడ్డాం! ఏదో సంతృప్తి.

"ఏం బొమ్మ వెయ్యమంటావ్? ఐడియా చెప్పు!" సిగిరెట్టు ముట్టించుకుంటూ హుషారుగా అన్నాను.

"పాడు సిగిరెట్టు పారెయ్యి ముందు. రోజుకు ఎన్ని సిగిరెట్లు కాలుస్తావ్?" కోప్పడింది.

చిత్రం! వెంటనే పారేశాను.

విచిత్రమైన స్పందన!

"నా బలహీనతల్ని ఓడిస్తోంది ఒక స్త్రీ"!

"తాజమహల్ ప్రేమకు చిహ్నం కదా! ఆ సుందర మందిరాన్ని వెన్నెల్లో చిత్రించు, తాజమహల్ ముందు ఒక పెద్ద సరస్సు — నీటిలో ప్రతిబింబం తాజమహల్‌కి బదులుగా స్త్రీ, పురుషుల జంట నీడగా! ఐడియా బాగుందా!" నా మొహంలోకి చూస్తూ కుతూహలంగా అడిగింది జయ.

ఆ వివరణ నాకు నచ్చింది. గుడ్ ఐడియా! నా కుంచె మహత్తర శక్తిని పుంజుకుంది. నా నరు నరాల్లో ఆవేశం. ఉత్సాహం. కృషి.

కలర్స్ మిక్సింగ్, చిత్రం రూపొందుతున్న తీరు అపూర్వం. ఆ చిత్రం వేస్తున్నంత సేపూ నా పక్కనే ఉంది జయ.

రెండో రోజు సాయంత్రం అవుతుండగా చిత్రం ఇంచుమించు పూర్తయింది. ఫైనల్ టచెస్ మాత్రం మిగిలాయి.

చిత్రం చూసుకుంటే ఎందుకో గర్వంగా ఫీలయ్యాను. నాలో ఇంత ఎత్తుకు ఎదిగిన కళా కారుణ్ణి ఇంతకాలం దర్శించలేకపోవటం నా దౌర్భాగ్యం. ఈ గొప్పతనం నాది కాదు. నాలో కళా కారుణ్ణి ప్రభావితం చేసిన జయది.

చీకట్లో బాపూ బొమ్మలా ఒదిగి నిల్చుంది జయ.

నేను చేతులు చాపానో, లేక తనే నన్ను అతుక్కు పోయిందో!

నిముషాలు నిశ్శబ్దంగా నవ్వుతూ గంటల్లోకి నడిచి వెళ్ళిపోతున్నాయి.

"థాంక్యూ! వెరీమచ్!" బరువుగా వూపిరి పీలు స్తున్న జయ చెవిలో చెప్పాను.

"ఎందుకు?" నెమ్మదిగా అడిగింది.

"నాలోని కళాకారుణ్ణి నిద్ర లేపినందుకు!"

"ఆ కళాకారుణ్ణి జీవితాంతం చైతన్యంతోనే వుంచాలని ఆశ."

జయ కళ్ళల్లోకి చూశాను.

"కృష్ణా! ఏ నిర్జన ప్రదేశాల్లోకో వెళ్ళిపోయి సెలయేళ్ళతో, పచ్చిక బయళ్ళతో నిండిన సుందర ప్రకృతిలో స్వేచ్ఛగా విహరిద్దాం! కల్మషంతో నిండి పోయిన ఈ మనుషులికి, మనసులికి దూరంగా రావూ?" నా మొహంలో మొహం పెట్టి అడిగింది జయ.

నాలో సన్నగా వణుకు.

మాట్లాడకుండా నా గదిలోకి వెళ్ళాను.

అయిదు నిముషాల తర్వాత తిరిగి వచ్చేటప్పుడు నాలో నిండుగా హుషారు. ఈ లోకాన్ని జయించి నంత సంతోషంగా వుంది.

"ఈ రోజు గోల్కొండ ప్రోగ్రామ్. నన్ను తీసుకెళ్ళి చూపించాలి నువ్వు." హడావుడిగా వస్తూ అంది జయ.

క్షణం సేపు ఆలోచనలో పడ్డాను.

"ఈ రోజు నేను ముఖ్యమైన పనిమీద బయటికి వెళ్ళాలి! దాని ఫలితం మీదే నా భవిష్యత్తు ఆధార పడి ఉంది.."

జయ నా సమాధానం కోసం ఆశగా చూస్తోంది.

'ఊహు! నా పనిమీద బయటకు వెళ్ళాలి ముందు.' మనసు తొందర చేస్తోంది.

"సారీ, జయా! నా కీ రోజు పనుంది!"

జయ కళ్ళలో నిరాశ.

"రేపు వెళ్దాంలే!" జయ బుగ్గ మీద చిటిక వేసి చెప్పి వడి వడిగా బయటకు నడిచాను.

* * *

సాయంత్రం అవుతుండగా ఇంటికి వచ్చాను. మనసులో నిరుత్సాహం వెల్లువలా సాగుతూంది.

దుఃఖం, ఆవేదన, కసి గుండెలో తెలియని బాధ.

హాల్లోకి అడుగు పెట్టేసరికి రాధ! జయతో మాట్లాడుతోంది.

నేను ఎవరితోనూ మాట్లాడకుండా నా గదిలోకి వెళ్ళిపోయాను.

మరుసటి రోజు జయా, నేను గోల్కొండ వెళ్ళ లేదు.

* * *

గాలి తీసేసిన బెలూన్‌లా జీవితం చప్పగా అయి పోయింది.

రాధ విసుర్లు —హేళనలు, వ్యంగ్యోక్తులు... యాంత్రిక జీవితం పునః ప్రారంభం. జయతో నేను చనువుగా మాట్లాడేటప్పుడు రాధ పుల్ల విరుపు మాటలు వింటుంటే నాకు ఎందుకో బాధగా ఉండేది. ఆ మాటల్లో వాడికి తట్టుకోలేక జయ కళ్ళల్లో ఉద్భవించిన కన్నీటి పొర— నా గుండెల్ని కరిగిస్తూ జన్మ జన్మలకూ మరిచిపోలేనంత విషాదం!

* * * *

ఆ రోజు—

రాధ వంటింట్లో ఉంది. హాల్లో నా తాజమహల్ చిత్రానికి ఫైనల్ టచెస్ ఇస్తున్నాను.

జయ నెమ్మదిగా వచ్చి నా పక్కనే నిలబడింది.


"అలా వెళ్ళి బజార్నుంచి కూరగాయలు తేకూడదూ! ఎంతసేపు ఆ పిచ్చి గీతలు గీసుకుంటూ ఆ వగలాడితో కులుకుతూ కూర్చుంటే కడుపు నిండుతుందా? అదేవన్నా వండి వడ్డిస్తుందా?" జయని గమనించకుండా రాధ కంఠం కటువుగా పలికింది.

నేను గాభరాగా జయ మొహంలోకి చూశాను.

నిశ్చలంగా ఉన్న జయ అదురుతున్న పెదవులు విచ్చుకున్నాయి.

"కృష్ణా! నాతోవచ్చేస్తావా?" గంభీరంగా అడిగింది జయ.

ఉలిక్కిపడ్డాను. రెండు నిముషాలు మాట్లాడలేక పోయాను. అయిదు...పది... పదిహేను నిముషాల తరవాత "సారీ, జయా! క్షమించు."




ఆ ఒక్క మాట పలకటానికి నా సర్వశక్తులూ కూడదీసుకోవలసి వచ్చింది.

జయ ఏమీ మాట్లాడలేదు.

చాలా సేపటి తరవాత—

"మిస్టర్ వంశీకృష్ణా! మీ చిత్రాల్లో రంగుల కలయిక నాకు తెలియటం లేదు. అది సరిదిద్దుకునే వరకూ మీరు మంచి చిత్రకారులు కాలేరు."

నిశ్చలంగా చెప్పి వడివడిగా నడిచింది జయ.

తదేకంగా చూస్తున్నాను నేను.

గుమ్మం దగ్గర ఆగింది జయ.

"వంశీకృష్ణా! కొంత కష్టపడినా సరే దాచు కున్న కాగితంపూలు పారేసి గులాబీని అందుకోగలశక్తి నాకుంది." వెనక్కి తిరక్కుండానే చెప్పి వడివడిగా పారిపోతున్న జయ—కన్నీటితెర కప్పిన నా కళ్ళకు అస్పష్టంగా కనిపించింది.

"గాడ్ బ్లెస్ యూ!" అస్పష్టంగా నాలో నేనే గొణుక్కుని నా తాజమహల్ చిత్రంతో పాటు నా గదిలోకి వెళ్ళి తలుపులు మూసుకున్నాను.

* * *

చేతిలోని తాజమహల్ చిత్రం చూసుకున్నా, ఉత్సాహంగా లేదు. నేలమీద పెట్టేశాను.

ఒకమూల మంచం, పక్కనే టేబుల్ ఎదురుగా షెల్ఫ్ — నాలుగు అరలతో!

ఒక అరలో అమ్మానాన్నా—చిన్నపిల్ల వాడిగా ఉన్నప్పుడు నన్ను ఒళ్ళో కూర్చో బెట్టుకుని తీయించుకున్న ఫోటో.

రెండో అరలో నన్ను ఆహ్వానిస్తూ వరసగా విస్కీ సీసాలు. నిండుగా ఒక సీసా విప్పి గడగడా త్రాగేశాను. గొంతు మండుతూంది. అంతే మరేంలేదు. విస్కీ మత్తుకు లొంగబడేంత బలహీనమైంది కాదు నా మెదడు. ఖాళీ సీసా ఒకమూలగా విసిరేశాను. నిండు విస్కీ సీసాల పక్కన రెండేళ్ళ క్రితం ఎక్స్‌రే రిపోర్టు —టి.బి. మొదటి స్టేజిలోది. తరవాత మళ్ళీ ఎక్స్‌రే తీయించుకోలేదు.

మనసంతా బరువుగా వుంది.

మూడవ అరలో సిరెంజి అందుకున్నాను. పక్కనే ఉన్న మార్ఫియా, పెథిడిన్, హెరాయిన్—నన్ను పిలుస్తున్నాయి.. సిరంజి లోడయింది...

హాయిగా, సుఖంగా ఉంది.

మత్తుగా, శరీరం గాలిలోకి తేలిపోతున్నట్టుంది.

తియ్యని అనుభూతిలో విషాద గీతిక — జయ జ్ఞాపకం.

ఆ రోజు జయని విడిచిపెట్టి వెళ్ళిన రోజు. కోటి ఊహల్తో. జయ చేతిని అందుకుని జీవితాంతం ముందుకు వెళ్ళాలనే తపన.

కాని ఆ రోజే!

"సారీ! వంశీకృష్ణా! రెండేళ్ళ క్రిందటే మీకు చెప్పాను. మీరు ఏమీ శ్రద్ధ కనబరచలేదు. మీ శరీరం పూర్తిగా విషపూరితమై పోయింది. సెడిటివ్స్‌కి మిమ్మల్ని మీరు అర్పణ చేసుకున్నారు. అది గాక టి. బి. మిడిల్ స్టేజి, క్యాన్సర్ ప్రైమరీ స్టేజి. సా! సారీ' యూ ఆర్ టూ లేట్! మీరు ... మీరు మరో సంవత్సరం కంటే..." డాక్టర్ మాటలు పూర్తిగా వినకుండానే వచ్చేశాను.

నేను పిచ్చిగా ప్రేమించిన జయని మోసం చెయ్య లేదు. పసికన్యలా నిండుగా కనిపించే జయ మొహం లోని సింధూరపు బొట్టు నేను నా చేతులారా చెరిపి వెయ్యలేదు—అంతేచాలు నాకు.

మత్తుగా ఉంది. మార్ఫియా పని చేస్తోంది. ఒళ్ళు తూలింది. పడబోయి ఆసరాగా టేబుల్‌ని ఆనుకున్నాను. చెయ్యి తగిలి టేబుల్ మీది సీసాతో ఇండియన్ ఇంక్ క్రింద పడున్న నా తాజమహల్ చిత్రం మీద పడిపోయింది.

నా మాస్టర్ పీస్ — నా తాజమహల్ మీద అసహ్యంగా నల్లని మరక — నన్ను చూసి నా తాజ మహల్ జాలిగా నవ్వింది.

★